# సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీ

-ముఖ్య అతిథిగా పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, తెలంగాణ సేన న్యూస్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సంక్రాంతి పండుగ సంబరాలలో భాగంగా 127 డివిజన్ గిరి నగర్ లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పెరిక శివ మరియు సీనియర్ నాయకులు నయీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారు పాల్గొని ముగ్గులను వీక్షించి గెలుపొందిన వారికీ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టీ .శ్రీనివాస్, గురువ రెడ్డి, %=. వీ% ప్రకాష్, శ్యామ్, వెంకటేష్, శ్రీనివాస్ ముదిరాజ్, నజీర్, మాధవి రాణి, హేమలత, సుజాత తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా శ్రీశైలం లో చెంచు సంక్రాంతి ఉత్సవాలు

-చీరెలు,దుప్పట్లు, ప్లేట్స్, బెడ్ షీట్ల పంపిణీ..



శాలిగౌరారం జనవరి 13. శ్రీశైలం పుణ్యక్షేత్రంలో ప్రతి ఏటా జరిగే చెంచు సంక్రాంతి ఉత్సవాలను నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం తిరుమలరాయినిగూడెం చెందిన ఆర్ఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర సంఘటన్ అధ్యక్షులు చాడ రమేష్ చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నేపాల్ దేశ మంత్రి అనిత సాహు ముద్వి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రమేష్ చంద్ర రెడ్డి ప్రతి సంక్రాంతి పండుగకు నాగరికతకు దూరంగా ఉన్న చెంచులను గౌరవించడం అభినందనీయమన్నారు. పండుగను పురస్కరించుకొని చెంచులతో సహపంక్తి భోజనాలు చేశారు. విల్లంబులు(బాణాలు) పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం చెంచులకు చీర-సారె, బెడ్ షీట్లు,రగ్గులు, ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వామి సిద్ధియోగితోపాటు ప్రముఖ స్వామీజీలు మరియు వివిధ రాష్ట్రాల ప్రముఖులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో 29 వార్డ్ మందుల బజార్ లో మందుల కులం యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు పింధ్రాల రాందాస్



మహబూబాద్ టౌన్ తెలంగాణ సేన జనవరి 13 సోమవారం రోజున సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మందుల బజార్లో మందుల యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.... ఈ ముగ్గుల పోటీలో విజేతలుగా గా నిలిచిన వారికి. పింద్రల ప్రథమ బహుమతి కింద.. పప్పు కుక్కర్ ను ద్వితీయ బహుమతి కింద, చిన్న పప్పు కుక్కర్ ను తృతీయ బహుమతి కింద అట్ల పెంకను బహుమతుల ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆరెంద్ర వెంకటేశ్వర్లు, టిపిసిసి ఓబీసీ సెల్ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాస్, యూట్యూబ్ స్టార్ ఆటో అంజి, కుల సంఘం నాయకులు, వాడపల్లి నాగేశ్వరరావు, వల్లెపు బాలకృష్ణ, యార్వ సత్యం, యూత్ నాయకులు, పెంద్ర కుమార్, వల్లెపు శ్రీను, సరికొండ సాయి, పెన్డ్రా అజయ్ వాడపల్లి సాయి, పెన్డ్రా అజయ్ కుమార్ పెన్డ్రా ఎల్లయ్య, పెంద్ర సంతోష్, పెంద్ర విజయ్, వివిధ మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## రాజకీయంగా ఎదుర్కోలేక దిగజరుడు రాజకీయాలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు.

-రామచందర్ నాయక్ పై అసత్య ఆరోపణలను తిప్పి కొట్టండి.

-యువజన కాంగ్రెస్ పక్షాన అవాస్తవాలను ఎండగడతాం.



మహబూబాద్ రూరల్ చిన్నగూడూరు మండలం తెలంగాణ సేన జనవరి 13

సోమవారం రోజున డోర్నకల్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గం స్థానిక చిన్న గూడూరు మండలంలో యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డోర్నకల్ యువజన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు శాగంటి సందీప్ మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ పై బురదజల్లే ప్రయత్నం ప్రతిపక్షం చేస్తుందని ఆరోపించారు. రామచంద్రు నాయక్ ఎలాంటి వాడు అనేది రాష్ట్రమంతా తెలుసని, రాజకీయంగా ఎదుర్కోలేకనే ఇలాంటి కుళ్ళు కుతంత్రాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. డాక్టర్ రామచంద్రనాయక్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎలా కబ్జాకు ప్రయత్నం చేశాడు ఒకసారి ఆలోచన చేయాలి అని ప్రజలను కోరారు. అంతేకాకుండా పేదలకు వైద్యం అందించాలనే దృఢ సంకల్పంతో సూర్యాపేటలో దావకానను ఏర్పాటు చేసి నిత్యం పేద ప్రజలకు అత్యంత తక్కువ ఖరీదుతో వైద్య చికిత్సలు అందిస్తున్న గొప్ప వ్యక్తి రామచంద్రనాయక్ అని తెలియజేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ పైన మా ఎమ్మెల్యే అయిన రామచంద్రనాయక్ పైన అసత్య ఆరోపణలు చేస్తే యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంతకైనా తెగిస్తామని హెచ్చరించారు. యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి మండలాలలో యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పతంగుల పంపిణీ



సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు, ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల అధ్యక్షుడు జగ్గయ్య గారి శేఖర్ ఆధ్వర్యంలో చిన్నారులకు పతంగులు, దారం, చరక ఉచితంగా అందజేశారు ఈ సందర్భంగా జగ్గయ్య గారి శేఖర్ మాట్లాడుతూ మకర సంక్రాంతి సందర్భంగా చిన్నారులకు పతంగులు అందజేయడం సంతోషంగా ఉందని పతంగులు ఎగరవేయడంలో ఆనందం ఉంటుందని, పతంగి చిన్నారి అయితే దారం చరక తల్లిదండ్రులని దారం చరక ఉంటే పతంగి బాగా ఎగురుతుందని అది ప్రతి ఒక్కరూ గమనించాలని, విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ అలవర్చుకొని తల్లిదండ్రును గురువులను గౌరవించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి సముద్రాల హరినాథ్, ఉపాధ్యక్షుడు మల్యాల భద్రయ్య, కైలాస ప్రశాంత్ కాశీనాథ్,వాసవి క్లబ్ సభ్యులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన టిఆర్ ఫౌండేషన్ అధినేత...



చండూరు, జనవరి-13, తెలంగాణ సేన న్యూస్: చండూర్ మండలం పుల్లెంల గ్రామంలో సంక్రాంతి సందర్భంగా %ు=% ఫౌండేషన్ సహకారంతో ఆదివారం రోజు పోటీలను ప్రారంభించిన ఫౌండేషన్ చైర్మన్ శ్రీ బొబ్బల వెంకట్ రామ్ రెడ్డి (%బీవీ% రెడ్డి) ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ యువకులు శ్రీ పిన్నింటి నరేందర్ రెడ్డి ,శ్రీ పిన్నింటి వెంకట్ రెడ్డి ,శ్రీ. చెరుకు శివ గౌడ్ ,శ్రీ పేసర్ల హరీష్ ,శ్రీ ఇరిగి శివ ,శ్రీ ఉయ్యాల సత్యనారాయణ ,శ్రీ ముక్కాముల రాజు ,శ్రీ బొడ్డుపల్లి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వ్యవసాయ మార్కెట్ ముసాయిదా బిల్లును వెంటనే రద్దు చేయాలని %ాఖివీ% ఆధ్వర్యంలో బిల్లు పత్రాలు దగ్ధం

మహబూబాద్ టౌన్ తెలంగాణ సేన జనవరి 13 సోమవారం రోజున మహబూబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు సంయుక్తా కిసాన్ మోర్చ %శిూఖవీరి% మహబుబాబాద్ జిల్లా కన్వినింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల బిజెపి మోది కేంద్రప్రభుతం నూతన వ్యవసాయ మార్కెట్ ముసాయిదా బిల్లు పత్రాలను ఎస్కెమ మహాబుబాబాద్ జిల్లా కన్వీనింగ్ కమిటి కన్వీనర్ గుజు దేవెందర్ ఆధ్వర్యంలో బిల్లు పత్రలను భోగి మంటల్లో దగ్ధం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో అర్మక్తవర్గంగా %ూ×ఖమీూ% జిల్లా అద్యక్షులు కాఎం బండారి ఐలయ్య %ూ×ఖఖూ% జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య, %ూ×ఖూ% జిల్లా అద్యక్షులు గునిగంటి రాజన్న, %దీఖఖ% జిల్లా ప్రధాన కార్యదర్శిచింతకుంట్ల వెంకన్నలు వ్వవరించగా వక్తాలుగా %ూ×ఖమీూ%. రాష్ట్ర కోశాదికారి కా.నందగిరి వెంకటేశ్వర్లు %ూ×ఖఖూ% రాష్ట్ర సహయ కార్యదర్శి చిన్నచంద్రన్న %ూ×ఖూ% రాష్ట్ర నాయకులు నల్లు సూదకర్ %ూ×ఖూ% జిల్లా ప్రదాన కార్యదర్శి, మేక వీరన్నలు మాట్లాడుతూ.... ఇటీవల కాంద్రంలోనే %దీజీూ% మోది కేంద్ర ప్రభుత్వ నూతన మార్కెట్ విదాన ముసాయిదా బిల్లు తీసుక వచ్చిందని ఈ బిల్లు ముఖ్య ఉద్దేశం కార్పేరేట్లకు లాభం చెకుర్చి రైతాంగాన్ని నట్టిట్లో ముంచేవిదంగా ఉందని ఈ బిల్లు 3నల్ల వ్వవసాయచట్టాలను రద్దు చేస్తున్నాటుగా కేంద్రం బహిరాగంగా ప్రకటించి రాతపూర్వకంగా వ్రాసి ఇచ్చిన



హమిలన బుట్టు దాఖలు చేస్తు దొడ్డి దారిన మరో రూపంలో అమలు చేయడానికి ఈ బిల్లు తెస్తున్నారని మడ్డిపడ్డారు. రైతులకు ఇచ్చిన హమిల అమలు పరచనందుకు నిరసనగా గత 50 రోజులుగ అమరణ నిరహరదిక్ష చేస్తున్నా పంజాబ్ కు చెందిన రైతు ఉద్యమ నాయకుడు ధల్లెవాల్ జగత్ సింగ్ ఆరోగ్యం పుర్తిగా క్షీణించిందని వెంటనే కేంద్ర ప్రభుత్వం జోక్యంచేసు కోని దల్లె వాల్ జగత్ సింగ్ దీక్ష విరమింపచేస్తు రైతుసంఘాలతో చర్చలు నిర్వహించాలని లేనియెడల దేశా వ్యాప్తంగా రైతాంగాన్ని కూడ కట్టి పోరాటాలు ఉదృతం చేస్తామని వారు కేంద్ర ప్రభుత్వన్ని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ సక్రు,మైల యాకన్న, ఉమా గాని సత్యం, షేక్ తాజా పాషా, చింత వెంకన్న, తోకల వెంకన్న, రామచంద్ర మురళి, దేవబ%శీ%గు బిక్షం, భానోత్ నరసింహ తదితరులు పాల్గొన్నారు

# డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



జూబ్లీహిల్స్, తెలంగాణ సేన న్యూస్: సంక్రాంతి పండగ సందర్భంగా డివైఎఫ్ఐ జూబ్లీహిల్స్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో బోరబండ సైట్ త్రీలోని సంతోష్ నగర్ బస్తీలో ఈరోజు మహిళలకు యువతులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. అందరూ ఉత్సాహవంతంగా ఈ పోటీల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జూబ్లీహిల్స్ జోన్ కమిటీ కార్యదర్శి దాది మల్ల కృష్ణ మాట్లాడుతూ పండుగలు అనేవి మన సంస్కృతికి నిదర్శనమని కులాలు, మతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసి శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని మతసామరస్యం విల సిల్లాలని తెలిపారు రాబోవు రోజుల్లో యువతీ యువకులలో ఉన్న సామర్థ్యాన్ని వెలికి తీసే ఆటల పోటీలు నిర్వహిస్తామని వారిని ప్రోత్సహిస్తామని అలాగే ప్రభుత్వం ప్రకటించినట్లుగా యూత్ డిక్లరేషన్ అమలు చేయాలని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ శ్రీను విష్ణు చింతల శ్రీను శివ శైలజ ఇంద్ర నీతూ రాధా భారతి సంతోష్ నగర్ బస్తి అధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు

-సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్



హైదరాబాద్, జనవరి-13, తెలంగాణ సేన న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి పండుగ, అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని,సుఖసంతోషాలతో విలసిల్లాలని మనసారా కోరుకుంటూ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే, సంక్రాంతి పండుగ అందరికీ ఆనందాన్ని పంచాలని,సంక్రాంతి సందడి, కనుమ మధురమైన జ్ఞాపకాలను తెచ్చిపెట్టాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ, ఆర్టీఐ కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అనధికారులు, అభిమానులకు పేరుపేరునా మరొక్కసారి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్నేహితులకు అండగా నిలిచిన బాల్యమిత్రులు



శాలిగౌరారం13: శాలిగౌరారం మండలం మాదావరం (కాలన్) గ్రామానికి చెందిన జేరిపోతుల సంతోష్ తండ్రి ఇటివల అనారోగ్యంతో మరణించాడు. సంతోష్ బాల్య మిత్రులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు. అదే గ్రామానికి చెందిన దాసరి శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ సందర్భంగా 2007-2008 జడ్పీహెచ్ఎస్ మాధవరం (కలాన్) పదవ తరగతి బాల్య మిత్రులందరి సహకారంతో దాసరి శ్రీనివాస్ కు సోమవారం వైద్య ఖర్చులకోసం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేముల గోపీనాథ్,తీగల గోవర్ధన్,జేరిపోతుల నరేష్, నోముల మధు,కట్లకుంట్ల రవి, గద్దగూటి మహేష్ ,బొడ్డు పరమేష్,మెట్టు దామోదర్,దాసరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమానికి కృషి చేస్తున్న లయన్స్ క్లబ్

-గవర్నర్- 2. కేవీ ప్రసాద్




శాలిగౌరారం జనవరి 13. లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో భాగంగా మహిళా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని నల్గొండ,ఖమ్మం ఉమ్మడి జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్-2 కేవి ప్రసాద్ అన్నారు. శాలిగౌరారంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నకిరేకల్ ఎస్ఎల్ఎన్ స్వామి షాపింగ్ మాల్ సహకారం తో మండల స్థాయిలో జరిగిన ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిధి గా కేవీ ప్రసాద్ పాల్గొని మహిళా విజేతలకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళలు కు ఉచిత కుట్టు శిక్షణ ఇచ్చి వారికి కుట్టు మిషన్ లను అందజేసిఉపాధి కలిపి పిస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం బతుకమ్మ, సంక్రాంతి పండుగలకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తున్నామన్నారు. ప్రపంచం లోనే 220 దేశాల్లో లయన్స్ క్లబ్ ద్వారా కోట్లాది మంది కి సేవలు అందిస్తూమన్నారు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ సేవలు అందిచడం లో అగ్రగ్రామికి ఉందన్నారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ప్రతినిధులు కోడే సతీష్,ఎస్ఎల్ ఎన్ స్వామి షాపింగ్ మాల్ ఎండీ గట్టు శ్యామ్ సుందర్,పాస్ట్ జోన్ చైర్మెన్ యర్ర శంబు లింగా రెడ్డి, చైత్ర ఫాండేషన్ చైర్మెన్ యంగలి రామకృష్ణ గౌడ్, చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ, కార్యదర్శి మారోజు వెంకటాచారి, కోశాధికారి వడ్లకొండ బిక్షం, సభ్యులు దునక వెంకన్న, దామెర్ల శ్రీనివాస్, గుండ్ల రామ్మూర్తి, శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్ హేమమైన చర్య

-చట్టబద్ధంగా ప్రశ్నిస్తే కేసులు పెడుతారా..?
-కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై మండిపాటు
-బేషరతుగా కౌశిక్ రెడ్డిని వెంటనే విడుదల చేయాలి
-జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి



జనగామ, తెలంగాణ సేన న్యూస్: నువ్వు బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన వ్యక్తివి..ఏ పార్టీ నుంచి నువ్వు మాట్లాడుతున్నవో చెప్పాలి? అని చట్టబద్ధంగా ప్రశ్నించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేయడాన్ని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు తీవ్రంగా ఖండిస్తూ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేయడం హేమమైన చర్యగా అభివర్ణించారు. నిజాలను నిగ్గు తేల్చే ప్రజా గొంతుకలను సహించలేక ఈ ప్రభుత్వం వారి హక్కులను కాలరాస్తుం దన్నారు. కేవలం ప్రశ్నించినందుకే అక్రమంగా 3సెక్షన్ లు పెట్టారని విమర్శించారు. ఈ కాంగ్రెస్ పరిపాలనలో నిర్బంధాలు, ఆంక్షలు నిత్య కృత్యమయ్యాయి..ప్రభుత్వం పెట్టున్న అక్రమ కేసులకు బీఆర్ఎస్ పార్టీ భయపడేది లేదని స్పష్టం చేశారు. ప్రజా క్షేత్రంలో పాలన వైఫల్యాలను బట్టబయలు చేస్తూనే ఉంటామని హేచ్చరించారు. పాడి కౌశిక్ రెడ్డి పై బనాయించిన అక్రమ కేసులను స్పీకర్ గారు చొరవ తీసుకోని న్యాయ పరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం వెంటనే అక్రమంగా అరెస్టు చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా భవానీ మాత యజ్ఞం



జహీరాబాద్, తెలంగాణ సేన న్యూస్: సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక పరిధిలో గల హొతి %ఎ% గ్రామ శివారు నందుగల సత్వార్ గుండేరావు జామ తోటలో వెలసిన భవానీ మాత మరియు మహేశ్వరి మాత మందిరమునందు ప్రతి సంవత్సరానుసారము ఈ సంవత్సరము కూడా శ్రీ క్రోదినామ సంవత్సర పుష్య మాసము శుద్ధ పౌర్ణమి అయిన సోమవారం నాడు ప్రజల యొక్క బాధ నివారణార్థము లోక కళ్యాణము గూర్చి కుడంబల్ ఆయిచే సంకల్పించిన భవానీ మాత యజ్ఞం వేణు భట్ మహారాజు ఆధ్వర్యంలో శ్రీమతి జగదాంబ శ్రీమత్ పూజారి దంపతులచే భక్తుల సమక్షంలో ఘనంగా భవాని మాత యజ్ఞము నిర్వహించబడినది .

ఇట్టి కార్యక్రమంలో శ్రీ శివాజీ జాదవ్, గడ్డంజనార్ధన్, నరసింహారెడ్డి ,తాండూర్ హరి ,సగ్గం శ్రీనివాస్ ,విట్టల్ ,బెజిగం లక్ష్మణ్, సత్యనారాయణ ,నిజాంపేట్ రమేష్ గుప్తా ,బాబు ,సంతోష్ ,శ్రీనివాసరావు, రవి, మాణిక్ రావు, శ్రీనివాస్ గుప్తా, మెదక్ సుధాకర్, బిజెపి నాయకులు అశోక్ బెలిగేరి ,కర్ణాటక, మహారాష్ట్ర మరియు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతముల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భవానీ మాత యజ్ఞంను విజయవంతం చేసినారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో మంద జగన్నాథం సేవలు మరువలేనివి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్: తెలంగాణ రాష్ట్ర సాధనలో మంద జగన్నాథం సేవలు మరువలేనివని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం గొప్ప నాయకున్ని కోల్పోయిందని తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ లోని నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం నుండి ఎన్నికై ఢిల్లీలో చక్రం తిప్పిన ఏకైక దళిత నాయకుడు ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఢిల్లీకి అధికార ప్రతినిధిగా ఎదిగిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరా బాద్ నిమ్స్ హాస్పిటల్ లో ఆదివారం మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు దీంతో హైదరాబాద్ లోని ఆయన నివాసంలో ఆయన పార్ధివ దేహానికి పూలమాలసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు లచ్చి రామ్ నాయక్ బొప్పిడి గోపాల్ డైరెక్టర్లు జోగు వీరయ్య సేవ్య నాయక్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ నాయకులు జంగయ్య మంగళపల్లి నరసింహ పాండు నాయక్ శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తొలి ర్యాలీలో రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు



న్యూ ఢిల్లీ, తెలంగాణ సేన న్యూస్: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి రాహుల్ సోమవారం శ్రీకారం చుట్టారు. సీలాంపూర్ ప్రాంతంలో జరిగిన 'జై బాపు, జై భీం, జై సంవిధాన్' ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌పై ఘాటు విమర్శలు గుప్పించారు. ద్రవ్యోల్బణాన్ని అరికట్టడంలో మోదీ, కేజ్రీవాల్ విఫలమయ్యారని తప్పుపట్టారు. రాజ్యాంగాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్ ధ్వంసం చేస్తున్నాయని, విద్వేష వ్యాప్తి చేస్తున్నాయని రాహుల్ విమర్శించారు.


# సీనియర్ జర్నలిస్ట్ మృతి

-సీఎం రేవంత్ రెడ్డి సంతాపం



హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్: తెలంగాణ టుడే సీనియర్ జర్నలిస్ట్ అనిల్ కుమార్ మృతి చెందాడు ఆయన ఆకస్మిక మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనిల్ కుమార్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పత్రికా రంగానికి అనిల్ కుమార్ అందించిన సేవలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నార.

# అంగరంగ వైభవంగా గోదాదేవి కళ్యాణం



గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవం సోమవారం నీరుకుల్లా-వేగురుపల్లి గ్రామాల మధ్యన మానేటి నది తీరాన వెలసిన శ్రీ స్వయంభు మానేటి రంగనాయక స్వామి దేవస్థానం లో గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణోత్సవం శ్రీ మానేటి రంగనాయక స్వామి ప్రధాన అర్చకులు గోవర్ధనగిరి మనోహరాచార్యులు, సహాయార్చకులు గోవర్ధనగిరి రాజకుమారాచార్యులు, వేద పండితులు జగన్నాథా చార్యుల ఆధ్వర్యంలో కన్నులపండువగా కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణలతో మారుమోగింది. గోదా రంగనాథుల విశిష్టతను తెలుపుతూ అర్చకులు కల్యాణం జరిపించారు. వేదమంత్రాల నడుమ, శాస్త్రోక్తంగా, భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ క్రతువులో సుమారు 15 మంది దంపతులు పాల్గొన్నారు. కరీంనగర్, పెద్దపెల్లి జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శంకర్ అద్భుతమైన గానంతో భక్తులను ఆనందిపజేశారు. గోదాదేవి కళ్యాణానికి హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శంకర్, ఎండోమెంట్ క్లర్క్ ప్రవీణ్, ఆలయ కమిటీ సభ్యులు పెరుమారెడ్డి, సత్యనారాయణ, దామోదర్, వేగురుపల్లి, నీరుకుల్లా సర్పంచులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది నీలం మధు ముదిరాజ్..

-మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది...
-వారి అభ్యున్నతికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా...
-ఇస్నాపూర్ మత్స్యకారులతో భేటీ..
-పారిశ్రామిక వాడలో మత్స్యకారుల పరిస్థితులు ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి...
-సంబంధిత శాఖ మంత్రి కొండా సురేఖ గారికి లేఖ ..
-సంక్రాంతి తర్వాత స్థానిక నాయకులతో కలిసి మంత్రి గారికి అందజేత..
-అందరి సహకారంతో త్వరలో ఆమోదయోగ్యమైన నిర్ణయం..
- నీలం మధు ముదిరాజ్..



ప్రజా వెలుగు దినపత్రిక ప్రతినిధి జింక గణేష్ జనవరి 13:

మత్స్యకారుల సంక్షేమానికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం ఇస్నాపూర్ మత్స్యకారులతో భేటీ సందర్భంగా వారు గత కొన్ని సంవత్సరాలుగా మత్స్యశాఖలో సభ్యత్వం మరియు కాలుష్యం వలన జీవనోపాధి సమస్యపై నీలం మధుతో చర్చించారు, ఈ విషయంపై నీలం స్పందిస్తూ కొంత కాలం ముందే ఈ సమస్యపై తాను డీఫ్ఓ,పీసీబీ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అని అధికారులు పరిష్కార చర్యల దిశగా అడుగులేస్తున్నారని మరియు ఇస్నాపూర్ గ్రామంలో నూతన సంఘం ఏర్పాటుకు సహకరించడం జరిగింది అని గుర్తుచేశారు. నీలం మధు మాట్లాడుతూ పాశమైలారం పారిశ్రామిక వాడలో వెలువడుతున్న కాలుష్యం కారణంగా ఇస్నాపూర్,చిట్కుల్ ప్రాంతంలో చెరువులు విషపూరితంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల నుంచి వస్తున్న వ్యర్థ జలాలు చెరువులో కలవడం వల్ల ఇప్పటికే ఈ ప్రాంతంలో చాలా చెరువులలో చేపల పెంపకం చేయలేకపోతున్నారు అని మరియు కొన్ని చెరువులలో చేప పిల్లలు మృత్యువాత పడుతున్నాయన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని, సంబంధిత మంత్రి కొండా సురేఖ గారికి లేఖ ఇద్దామని తెలిపారు. ఏ ఏ పరిశ్రమల ద్వారా చెరువులకు నష్టం జరుగుతుందన్న విషయాన్ని నిగ్గు తేల్చేందుకుగాను పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు ఆదేశాలు జారీ చేయాలని మంత్రికి సంక్రాంతి తర్వాత విన్నవిద్దామన్నారు. దానికి తోడు కొన్ని చెరువుల్లో కాలుష్యం వల్ల చేపల పెంపకనికి అనువుగా లేకపోవడంతో ఇక్కడ మత్స్యకార సభ్యులకు సొసైటీలో సభ్యత్వం కల్పించే విషయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆయన తెలిపారు. దీంతో ఇక్కడ మత్స్యకారులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పథకాలలో అర్హత సాధించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాశమైలారం పారిశ్రామికవాడలో నెలకొన్న ఈ పరిస్థితుల నేపథ్యంలో ఇక్కడి మత్స్యకారులను ప్రత్యేకంగా గుర్తించి జిల్లా మత్స్యకార సహకార సంఘంలో సభ్యులుగా చేర్చుకోవాలని గతంలోనే తీర్మానించడం జరిగిందన్నారు.
నియోజకవర్గంలోని నాయకుల సహకారంతో ఈ విషయంలో ఇప్పటికే ముందడుగు వేసామని వివరించారు. త్వరలో చెరువుల కాలుష్యానికి సంబంధించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సహకారంతో పూర్తి సర్వే నిర్వహించి విష జలాలను విడుదల చేస్తూ చెరువుల కాలుష్యం, జీవనోపాధి లేకపోవడానికి మరియు చేపల మృతికి కారణమవుతున్న పరిశ్రమలను గుర్తించి వాటి ద్వారా మత్స్యకారులకు ప్రతి సంవత్సరం నష్టపరిహారాన్ని అందించే విధంగా పీసీబీ సిపార్సుకు కృషి చేస్తామన్నారు. చేపల పెంపకానికి అనువు కానీ చెరువుల ప్రాంతాలలోని మత్స్యకారులను ప్రత్యేకంగా గుర్తించి ప్రభుత్వం నుంచి రావలసిన అన్ని పథకాలకు వారిని అర్హులు చేసే విధంగా నిర్ణయం తీసుకునేలా ప్రభుత్వాన్ని ఒప్పిస్తామన్నారు.
అందరి సహకారంతో నియోజకవర్గంలో మత్స్యకారుల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నీలం మధు స్పష్టం చేశారు. మత్స్యకారుల సభ్యత్వ,జీవనోపాధి విషయంలో సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని గ్రామస్థులు ఈ సందర్భంగా తెలియచేశారు,ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు మన్నే రాఘవేందర్, పెంటయ్య, నర్సింలు, వెంకటేశ్, గోపాల్, రవి ,మల్లేష్, మనోహర్ ,శ్రీనివాస్, మల్లేశం, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు డా.కూన వేణుగోపాలకృష్ణ అశేష సేవలను అభినందిస్తూ ప్రతిష్టాత్మకమైన గౌరవ పురస్కార్ జ్ఞాపికను ప్రతిష్టాత్మకంగా సన్మానించి అభినందించిన మైసూర్ మహారాజ్

-మైసూర్ లో తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి సత్తాను చాటి ప్రముఖుల మన్ననలు పొందిన డా.కూన వేణుగోపాలకృష్ణ
-తెలంగాణ రాష్ట్రం నుండి మైసూర్ మహారాజు పిలుపుమేరకు స్వామి వివేకానంద జయంతి కార్యక్రమానికి డా.కూన వేణుగోపాలకృష్ణకు ఆహ్వానం

ప్రజా వెలుగు దినపత్రిక ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి డా. ఏర్పుల శ్రీనివాస్.




మైసూర్ మహారాజ్ హెచ్.ఈ. శ్రీ యాదువీర్ కృష్ణ దత్తు చమరాజా వడ్డీఆర్, మైసూర్లో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి కార్యక్రమానికి జాతీయ యువజన వారోత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రానికి కి చెందిన ప్రముఖ వక్త, సామాజిక ఉద్యమ నాయకుడు తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షులు డా.కూన వేణుగోపాలకృష్ణకు ఆహ్వానం అందగా డా.కూన వేణుగోపాలకృష్ణ ఆహ్వానాన్ని స్వాగతించి మైసూర్ కి వెళ్లడం జరిగింది,మైసూర్ లో నిర్వహిస్తున్న భరత జాతి ముద్దుబిడ్డ స్వామి వివేకానంద జయంతి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి రాష్ట్రఅధ్యక్షులుగా హాజరైనందుకు తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి ద్వారా నాకు గర్వ కారణంగా ఉంది అన్నారు, అనేక సంవత్సరాలుగా యువజన సంఘాలకు యువజన ఉద్యమాలకు పురుడుపోస్తూ సామాజిక అసమానతులను రూపుమాపడం కోసం భారత దేశ భరతమాత ముద్దుబిడ్డ స్వామి వివేకానంద ను స్ఫూర్తిగా తీసుకొని యువతి యువకులను చైతన్యం చేస్తూ సమాజ శ్రేయస్సుకోసం భారతదేశం గర్వపడే విధంగా భారతదేశం యువజన శక్తి భరతమాత ముద్దుబిడ్డ మహనీయుడు స్వామి వివేకానంద ఆశయ సాధన తో అనేక సామాజిక కార్యక్రమాలకు శ్రీకారం అందుకొని విజయాలు సాధించి యువజన సంఘాలకు తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల నాయకులైన డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ శ్రీకారం చుట్టినటువంటి యువజన ఉద్యమాలకు భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం కీర్తిని సాధించుకోవడం జరిగింది, ఇటీవల తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి ద్వారా స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని 2000 మంది యువతి యువకులను విద్యార్థిని విద్యార్థులను చైతన్యం చేసి స్వామి వివేకానంద ఆశయ సాధనకు ఆ మహనీయుని స్ఫూర్తిగా ర్యాలీ నిర్వహించి తెలంగాణ రాష్ట్రంలోని గొప్ప చరిత్ర సృష్టించిన మంపాత్తంర వ్యై న కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో తెలంగాణ రాష్ట్రంలో యువజన సంఘాల స్ఫూర్తిని గుర్తించి మైసూర్ మహారాజు నిర్వహిస్తున్న స్వామి వివేకానంద జయంతి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సామాజిక ఉద్యమ కెరటం, ప్రముఖ వక్త, యువజన సంఘాలకు స్ఫూర్తి, నా సేవలను అభినందిస్తూ డా. కూన వేణుగోపాలకృష్ణ అను నాకు మైసూర్ మహారాజు నుండి ఆహ్వానం పలకడంతో వారి ఆహ్వానం మేరకు మైసూరులో నిర్వహిస్తున్న స్వామి వివేకానంద జయంతి కార్యక్రమానికి హాజరై యుగపురుషుడు భరతమాత ముద్దుబిడ్డ స్వామి వివేకానంద సేవలను స్వామి వివేకానంద జయంతి వేడుకలవేదికపై సమావేశంలో అబ్బురపరిచే విధంగా ప్రతిష్టాత్మకమైనటువంటి ప్రసంగాన్ని అందించి తెలంగాణ తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సత్తాను మైసూర్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కీర్తిని ప్రదర్శించి తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితికి గొప్ప గుర్తింపు తీసుకురావడం కోసం అట్టహాసంగా ప్రతిష్టాత్మకమైన గుర్తింపుకు శ్రీకారం చుట్టి, తెలంగాణ రాష్ట్రం నుండి మైసూర్ మహారాజు ప్రత్యేక గౌరవాన్ని అందించి వేదికపై ప్రతిష్టాత్మకమైనటువంటి స్వామి వివేకానంద పట్టిమ పురస్కార జ్ఞాపికను నాకు అందించినందుకు తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులుగా నాకు ఎంతో సంతోషంగా ఉందని డా. కూన వేణుగోపాల కృష్ణ పత్రికా సమావేశంలో తెలియజేస్తూ, నా విన్నంటూ ఉంటూ సమాజ శ్రేయస్సుకోసం తలపెట్టే సామాజిక కార్యక్రమాలకు పురుడు పోయడానికి సంకల్ప బలాన్ని అందించిన నా భార్య కూనశాలిని, నా తల్లి స్వర్గీయ కూన గంగమ్మ, నా తండ్రి కూన దుర్గయ్య కుటుంబ సభ్యులు మరియు తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల రథసారథిలకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు.